


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 86 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 23 ఏప్రిల్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## రూ.5,400 కోట్ల పెట్టుబడులతో

# రెన్యూ ఎనర్జీ గ్లోబల్

**అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్**

**నేడు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 22:** ఆంధ్రప్రదేశ్ లోని రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రముఖ స్థానంలో ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో మిగతా2లో...

## మాజీ సిఎం నాదెండ్ల భాస్కర రావు మృతి



**చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన నేత**

**నాదెండ్ల మృతికి సిఎం, డిప్యూటి సిఎం సంతాపం**

**మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించిన బాబు**

**మంత్రి కందుల దుర్గేశ్ తదితరుల సంతాపం**

**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 22:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో మిగతా2లో...

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

**- వివరణ కోరిన కేంద్ర ఎన్నికల సంఘం**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఏప్రిల్ 22:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు పంపింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలని, మిగతా2లో...

## సింగపూర్‌తో రెండోరోజు మంత్రుల పర్యటన

**- సింగపూర్ అభివృద్ధి ప్రణాళికపై అధ్యయనం**



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 22:** ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో రెండో రోజు పర్యటన ముగిసింది. ఈ పర్యటనలో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ ఉన్నారు. బుధవారం ఉదయం సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో మంత్రులు సమావేశం అయ్యారు. నేషన్ ఫస్ట్ గవర్నెన్స్, రాజకీయ జవాబుదారీ తనంపై శిక్షణ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. సమర్థవంతమైన నాయకత్వం అందించడం, ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి సమన్వయంతో పనిచేసే విధానం వంటి అంశాలపై మంత్రులు చర్చించారు. మధ్యాహ్నం సింగపూర్ సిటీ గ్యాలరీని మిగతా2లో...



## నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

**234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు**

**పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

**బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడత పోలింగ్ ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఏప్రిల్ 22:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మిగతా2లో...

## కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట



**ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు**

**సీబీఐ దర్యాప్తు కూడా చేయొద్దు**

**కాళేశ్వరంపై హైకోర్టు కీలక తీర్పు**

**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 22:** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావుపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని తేల్చి చెప్పింది. అలాగే ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలను కలిపి ఉమ్మడిగా తీర్పు వెలువరించింది. పిటిషనర్లపై కమిషన్ నివేదిక ఆధారంగా మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్ష బీభత్సం

**- ములుగు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షం**



**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 22:** తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు , వడగళ్ల వాన తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా తెలంగాణలోని ములుగు, ఏపీలోని నంద్యాల జిల్లాలో కురిసిన వానకు సామాన్య ప్రజలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురు గాలులతో మిగతా2లో...

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

**- దాదాపు వేయికోట్ల విలు వుంటుందని ఇసి వెల్లడి**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఏప్రిల్ 22:** ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ దేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మిగతా2లో...




## ఆరుగురు ఐపిఎస్‌లకు డిజి హోదా

**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 22:** తెలంగాణలో పని చేస్తున్న ఆరుగురు సీనియర్ ఐపీ ఎస్ అధికారులకు డీజీ హోదా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఒక ప్రకటనను విడుదల చేశారు. 1995 ఐపీ ఎస్ బ్యాచ్‌కు చెందిన మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు,1996 బ్యాచ్‌కు చెందిన చారుసిన్హా, అనిల్‌కుమార్, సజ్జనార్‌కు డైరెక్టర్ జనరల్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా పరిగణించొద్దు

**సుప్రీంను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి**

**ఎన్నికల చట్టాల ప్రకారం విచారించాలని విన్నపం**

**తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా**



**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 22:** ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఈ కేసును క్రిమినల్ కేసుగా పరిగణించవద్దని ప్రధాన నిందితుడైన సీఎం రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాదులు మంగళవారం సుప్రీంకోర్టును కోరారు. ఓటుకు నోటు కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల కింద విచారించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో రేవంత్‌రెడ్డి పిటిషన్‌తోపాటు ఇదే కేసులో తన పేరును తొలగించాలని కోరుతూ మరో నిందితుడు సండ్ర వెంకటవీరయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై రెండు వారాల తర్వాత విచారణ మిగతా2లో...

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

**డిపోలకే పరిమితం అయిన బస్సులు**

**డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన**

**నగరంలో అద్దె బస్సులను ఫ్రగీ తిప్పిన ప్రభుత్వం**

**చాన్నాళ్లకు ఆటోలు, క్యాబ్‌లకు పెరిగిన గిరాకీ**

**కరీంనగర్‌లో లారీని ఢీకొట్టిన అద్దె బస్సు**

**నగరంలో మెట్రో సర్వీసులను పొడగించిన సర్కార్**

**కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నాట్లు ఎండి వెల్లడి**



**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 22:** చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా మిగతా2లో...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -04-2026

# రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆ ప్లాంట్‌కు భూమి పూజ గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. మొత్తంగా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థకు భూమి పూజ చేపట్టడంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ.. సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితో 6 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్?వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ.1,200 కోట్ల వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి. రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్?వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ఎ÷-లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించను ఒడగా త్వరలోనే సుమారుగా రూ.22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ పక్రియ చేపట్టనుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గం లో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ఎ÷-లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలో అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్ వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో అందుబాటులోకి రానుంది. మరోవైపు పర్యాటకంగా? ఆధ్యాత్మికంగా కూడా ఉత్తరాంధ్రలో అభివృద్ధి పెద్ద ఎత్తున చోటు చేసుకుంటోంది. ఉదయం 09.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి జెడ్.చింతవకు బయలుదేరి వెళతారు. 11.10 గంటలకు రెన్యూ గ్లోబల్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపనలో కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని ముగించుకుని మధ్యాహ్నం 02.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందిగా ఆదేశించాలని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈసీకి బుధవారం ఉదయం ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఖర్గే వివరణ కోరుతూ ఎన్నికల కమిషన్ నోటీసు ఇచ్చింది. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని బీజేపీ ప్రతినిధుల బృందంలోని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద నేరమవుతుందని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలుస్తాయని ఈసీ దృష్టికి తెచ్చారు. అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది.

# నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీన టుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షిం చుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతాని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్లు మంది పురుషులు, 1.75 కోట్లు మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నా యి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

# కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ దర్యాప్తుతో పాటు ఇతర చర్యలేవీ తీసుకోరాదని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చట్టబద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదని తేల్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే...పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్‌కే జోషిలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గత ఏడాది జులై 31న ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు చేయరాదని హైకోర్టు గతేడాది సెప్టెంబర్ 2న మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. బుధవారం వెలువడిన తీర్పు ప్రకారం మధ్యంతర ఉత్తర్వులు తుది ఉత్తర్వుల య్యాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గురైందని చెప్పి ప్రభుత్వం జస్టిస్ ఘోష్ కమిషన్‌తో విచారణకు ఆదేశించడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిజనిర్ధారణ మాత్రమే చేయాలనీ, ఎవరు తప్పు చేశారో చెబుతూ వాళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే ధోరణిలో నివేదిక ఇవ్వడాన్ని ఆక్షేపించింది. కమిషన్ విచారణ సమయంలో సాక్షులు ఇచ్చిన సమాచారాన్ని, ఆధారాలను పరిశీలించాక ఎవరిపైన అయినా అభియోగాలు ఉన్నాయని భావిస్తే.. సదరు సాక్షికి ఆ వివరాలు, అభియోగాలు తెలియజేసి వివరణ తీసుకోవాలన్న కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్‌లోని సెక్షన్ 8(బి), 8(సి) సెక్షన్ల నిబంధనలను అమలు చేయలేదని తప్పుపట్టింది.కమిషన్ ఈ ఏడాది జులై 31న ఇచ్చిన రిపోర్టుతో సంబంధం లేకుండా సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తున్నామని ప్రభుత్వం చెబుతూనే రిపోర్టులోని అంశాలను సీబీఐ దర్యాప్తు కోరుతూ వెలువరించిన నోటిఫికేషన్‌లో ప్రస్తావించడాన్ని తప్పుపట్టింది. తీర్పు ప్రతి ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. బెంచ్‌పై చీఫ్ జస్టిస్ మూడు వ్యాఖ్యల తీర్పు సారాంశాన్ని వెలువరించారు. పిటిషన్లను పాక్షికంగా అనుమతిస్తున్నట్టు ప్రకటించారు.

**కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదు సీబీఐ విచారణకు కోర్టు తీర్పు అడ్డంకి కాదు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి** కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. "జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కొట్టేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. కానీ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పుబట్టలేదు. కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించింది. జ్యుడీషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. బుధవారం వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు" అని ఉత్తమ్ పేర్కొన్నారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

## అరెస్ట్ చేయకుండా

# ఆదేశించండి

- శ్రీహరి, గిరీశ్‌ల

### పిటిషన్‌ల తిరస్కరణ



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 22:**తమను అరెస్టు చేయకుండా పోలీసులను ఆదేశించాలని కోరుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాజీ సీపీఆర్‌ఓ శ్రీహరి, వైసీపీ సోషల్ మీడియా నేత గిరీశ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్‌లు వేసారు. శ్రీహరి, గిరీశ్‌ల పిటిషన్‌లపై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఇద్దరి అభ్యర్థనలను కోర్టు తిరస్కరించింది. అరెస్టు చేస్తారనేందుకు ఆధారాలు ఉన్నాయా అని హైకోర్టు ప్రశ్నించింది. కుప్పం కోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేశామని, రద్దు చేయలేదని తెలిపింది. చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాల్సిన అవసరమేముందని ప్రశ్నించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

# సింగపూర్‌తో రెండోరోజు మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు సందర్శించారు. గడిచిన 50 ఏళ్లలో సింగపూర్ అభివృద్ధి చెందిన విధానం, భవిష్యత్తు ప్రణాళికలతో ఉన్న గ్యాలరీని సందర్శించారు.సింగపూర్ కో ఆపరేషన్ ఎంటర్ ప్రైజ్ ఆధ్వర్యంలో గవర్నెన్స్ ఎక్స్‌లెన్స్ ప్రోగ్రాంపై శిక్షణ పొందారు. సింగపూర్ ప్రధాని స్టాటజ్రీ గ్రూప్‌లో భాగంగా ఉన్న సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ ఫ్యూచర్స్ సంస్థను మంత్రులు సందర్శించారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్‌ను సందర్శించారు. సింగపూర్‌లో ఆధునిక నగరాల అభివృద్ధి, భవిష్యత్తు సవాళ్లపై సింగపూర్ సిటీస్ పనిచేస్తోంది. దీర్ఘకాలిక పట్టణ ప్రణాళిక, భూ వినియోగ పాలన, ప్రభుత్వ శాఖలు- సంస్థలమధ్యసమన్వయం వంటి అంశాలపై సింగపూర్ ప్రతినిధులు వివరించారు

# మాజీ సిఎం నాదెండ్ల భాస్కర రావు మృతి

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్న భాస్కర్ రావు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కర్ రావు 1978లో విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978 నుంచి 1989 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 1986 ఆగస్ట్ 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను పదవీచ్యుతిడిని చేసిన నాదెండ్ల నెలరోజులపాటు సిఎంగా కొనసాగారు. నాదెండ్ల భాస్కర్ రావు మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంతాపం తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్ రావు కుమారుడు నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం జనసేన పార్టీ తరపున ఏపీ మంత్రిగా సేవలందిస్తున్నారని తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నాదెండ్ల భాస్కర రావు(90) కన్నుమూశారు. గత నెల రోజులుగా నాదెండ్ల భాస్కరావు మృతి పట్ల మంత్రి కందుల దుర్గేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'భాస్కరరావు మృతి రాజకీయ రంగానికి తీరని లోటు. ఎంతోమంది నేతలకు రాజకీయ ఓనమాలు నేర్పిన గొప్ప మార్గదర్శి నాదెండ్ల భాస్కర్ రావు. ప్రజా ప్రతినిధిగా భాస్కరరావు చేసిన సేవలు చిరస్మరణీయం. 1980వ దశకంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్వల్పకాలం ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ, అంతకుముందు మంత్రిగా ఆయనకు పరిపాలనపై గట్టి పట్టు ఉండేది. చట్టసభల పనితీరుపై ఆయనకు అపారమైన అవగాహన ఉంది. గుంటూరు జిల్లా నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేశారు' అని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం, రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

# 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా పరిగణించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరుపనున్నట్టు జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ప్రకటించింది. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఇదేవిధమైన మరో కేసుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉన్నదని, ఆ తీర్పు వచ్చాక అందులోని వివరాలను పరిశీలించి 'ఓటుకు నోటు' కేసును విచారిస్తామని తెలిపింది.

# తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

కూడిన వడగళ్ల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. గాలుల ధాటికి పలు గ్రామాల్లో ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ప్రజలు భయంభ్రాంతులకు గురయ్యారు. ఏటూరునాగారం - కమలాపూర్ మార్గంలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికి వచ్చే దశలో ఉన్న మిర్చి, వరి పంటలు వడగళ్ల వానకు దెబ్బతినడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నంద్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలివాన ధాటికి వందల ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేలకూలిన విద్యుత్ తీగలు, స్తంభాలతో అత్యంత జాగ్రత్తగా ఉండాలని.. వాటిని తాకవద్దని అధికారులు సూచించారు. పంట నష్టపోయిన రైతులు తమ వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలిపాలని, ప్రభుత్వం నుంచి అందే సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. రాబోయే కొన్ని గంటల్లో మళ్లీ వర్ష సూచన ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పు తోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని సంబంధిత ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -04-2026

# రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణి

**● వేసవిలో జాగ్రత్తలు పాటిద్దాం...**


**ఆరోగ్యం కాపాడుకుందాం: కె.శ్రీననువాసులు,అధ్యక్షులు**



**కర్నూలు మన జనప్రగతి ఏప్రిల్ 22:-** నగరం,సమాచార శాఖ భవన్ ప్రాంగ ణంలో బుధవారం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో వేసవిలో జాగ్రత్తలు పాటిద్దాం...ఆరోగ్యం కాపాడుకుందాం అనే నినాదంతో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.కార్యక్ర మానికి సమాచార శాఖ డిడి కె.జయమ్మ,సెట్కు రు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్,ఏపీజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె.హరినాథ్ రెడ్డి,టి.రామ కృష్ణ,మెడిక వర్ హాస్పి టల్ సిబ్బంది జనరల్ మెడిసిన్ డాక్టర్ సరయు రెడ్డి,జి.ఎం.డాక్టర్ మ హేశ్వర్ రెడ్డి,ఎజి ఎం ఎస్.ఖాదర్ బాషా హాజర య్యారు.అనంతరం వారి చేతుల మీదుగా జర్న లిస్ట్ లకు టోపీలు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక్షణం సమాజంలో జరి గే విశేషాలను సే కరించి,వార్తలుగా ప్రచురణ చే స్తూ ప్రజలను చైత న్యం చేయడంలో జర్నలిస్ట్ ల పాత్ర ప్రధమంగా ఉందన్నారు.వార్తల సేకరణలో జర్నలిస్ట్ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు.ఇలాంటి జర్నలిస్ట్ లను వే సవి తాపం నుండి కాపాడేందుకు తమ తృణసా యంగా రాయల సీ మ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు కె.శ్రీననువాసులు టోపీలు పం పిణి చేయడం అభి నందనీయం అని కొనియా డారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేష న్ నాయకులు భూపాల్,జి ల్లా అధ్యక్షులు ఎడిటర్ చంద్రశేఖర్,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**● ఏపీ సగర రాష్ట్ర డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్**




**పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సగర/ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్ తెలిపారు. బుధవారం పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి లను శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలకు రావాలని డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్, పత్తికొండ సగర/ఉప్పర సంఘం సభ్యులతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భువి నుండి దివికి గంగను తీసుకువచ్చిన మహర్షి శ్రీ భగీరథ మహర్షి అని, అలాంటి గొప్ప మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని సగరులు/ ఉప్పరులు ఏకమై శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఉప్పర సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్. యు.వెంకటేశ్వర్లు, యు.బాలప్ప, గౌరవ అధ్యక్షులు టీచర్ నరసింహమూర్తి, ట్రెజరర్ నరసింహమూర్తి, సభ్యులు తిమ్మప్ప, రవి, నాగరాజు, హరీష్, ప్రసాద్, నాగేష్, వీరాంజనేయులు, పెద్దయ్య, తిమ్మప్ప, నాగేష్, నాగరాజు, మల్లి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి: సబ్ జైలు, బాలసదనం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జడ్జి



**పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 22:-** వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఆయన ఉదయం సబ్ జైలును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలు ఎన్ని రోజులుగా శిక్ష అనుభవిస్తున్నారు, వారికి న్యాయవాదులు ఉన్నారా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఖైదీలో అందిస్తున్న ఆహారాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్జితోపాటు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి జోష్ణ దేవి, డిసిపిఓ శారద, లోక్ అదాలత్ సిబ్బంది రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.అనంతరం బాలసదనం చేరుకొని అక్కడ పిల్లలకి అందిస్తున్న ఆహారాన్ని, వారి వసతుల ను పరిశీలించారు.

# ఎన్ఆర్ఐ ఆరోగ్య కార్డును వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే నానాజీ




**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 22:-** విదేశాల్లో స్థిరపడిన వారి తల్లిదండ్రులకు వైద్యం నిమిత్త కాకినాడ మెడికవర్ ఆసుపత్రి అందిస్తున్న (ఎన్ఆర్ఐ పాక ) కుటుంబ కార్డును వినియోగించుకోవాలి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మెడికవర్ ఆసుపత్రిలో ఈ కార్డును ఆవిష్కరించారు. దీని వల్ల విదేశాల్లో స్థిరపడిన వారి తల్లిదండ్రుల వైద్యానికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అవసరం అయితే ఇంటి వద్ద వైద్యం అందించాలని నానాజీ సూచించారు. అర్ధరాత్రి కూడా ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని మెడికవర్ సెంటర్ హెడ్ ఎన్ అంజిబాబు పేర్కొన్నారు. ఆ తర్వాత ఎన్ఆర్ఐ తలిదండ్రులు, కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానాలు అందించారు. అనంతరం ఎన్ఆర్ఐ కుటుంబ కార్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు సుబ్రమణ్యం, ఉపాధ్యక్షురాలు కృష్ణ కుమారి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 26న హలో కార్మిక చలో తిరుపతి: ఏఐటీయుసి పత్తికొండ

**పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** రాష్ట్ర ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయాలని స్కూటర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్కుటర్ ర్యాలీ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పి రామచంద్రయ్య జెండా ఊపి ప్రారంభించారు.స్కూటర్ ర్యాలీ అనంతరం ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎన్ కృష్ణయ్య సిపిఐ మండల కార్యదర్శి యు కారుమంచి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు జి నెట్టికంటయ్య హెచ్ రంగన్నలు మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కాల రాసిందని విమర్శించారు. పెట్టుబడుదారుల ప్రయోజనాలే లక్ష్యంగా 29 చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని, కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన




సార్వత్రిక సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు పాల్గొన్నారని అయినా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదన్నారు. కార్మిక కోడుల కారణంగా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. అందుకే కార్మిక వర్గం కదలాలని పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 18 వ మహాసభలు ఈనెల 26 నుండి 28వ తేదీ వరకు తిరుపతిలో జరుగనున్నాయని ఈ మహాసభలలో గడిచిన మూడేళ్లలో కార్మిక వర్గం సాగించిన పోరాటాలు సమీక్షించుకొని రాబోయే కాలంలో నిర్వహించాల్సిన పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేస్తారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమస్యల పోరాటాలకు రూపకల్పన చేస్తుందని అందుకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున కదలి రావాలని మహాసభలు జయప్రదం చేయడానికి కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా గౌరవ అధ్యక్షుడు బి మాదన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కే పెద్ద వీరన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు,చేతి వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కారన్న, పత్తికొండ పాతపేట ,కొత్తపేట, జొన్నగిరి సంఘం కార్మికులు సుంకన్న, చిన్న నాగన్న, శేఖరు, రాజా, గుంత లింగప్ప కావలి సుధాకర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు భద్రతా రక్షణ

**సబ్ జైలు, వన్ స్టాప్ సెంటర్**

**తనిఖీ నిర్వహించిన జడ్జి**

**ఆదోని మన జనప్రగతి ఏప్రిల్ 22:-** ఆదోని ఏరియా ఆసుపత్రి లో కొత్తగా ఏర్పాటు అయిన వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు గుర్తిస్థాయిలో భద్రతా రక్షణ లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం ఉదయం ఆయన వన్ స్టాప్ సెంటర్ కు చేరుకొని అక్కడ ఆపదలో ఉన్న మహిళలకు అందిస్తున్న సేవలు, గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్ అపహరణ సైబర్ నేరాలు తదితర సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వన్ స్టాప్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ కి వచ్చిన




ఫిర్యాదులను వెంటనే స్పందించి వారికి తక్షణం రక్షణ కల్పించి న్యాయం జరిగేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే ఆదోని సబ్ జైలును తనిఖీ నిర్వహించారు. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలు శిక్షానంతరం బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఆదోనిలో ఆయన సబ్ జైలును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలు ఎన్ని రోజులుగా శిక్ష అనుభవిస్తున్నారు, వారికి న్యాయవాదులు ఉన్నారా..? లేదా అనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఖైదీలో అందిస్తున్న ఆహారాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకునే స్తోమత లేని వారికి న్యాయస్థానం ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి వారి కేసులు పరిష్కరించుకునేందుకు సహకరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జితోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి యజ్ఞ నారాయణ, డిసిపిఓ శారద, జైలు సూపరిండెంట్ నజీర్ అహ్మద్, జెల్ విసిటింగ్ అడ్వకేట్ రాజేంద్రప్రసాద్, లోక్ అదాలత్ సిబ్బంది రమాదేవి, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శాఖ కీలక పనితీరు సూచికల లక్ష్యాల సాధనలో ఏ-ప్లస్ గ్రేడ్‌లో ఉండాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 22:-** ప్రతి శాఖ కీలక పనితీరు సూచికల కు సంబంధించిన అన్ని అంశాల్లోనూ లక్ష్యసాధనలో ఏ-ప్లస్ గ్రేడ్ సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ అంశం పై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖ పనితీరును కొలమానంగా ప్రధాన అంశాలతో కీలక పనితీరు సూచికలను కేటాయించడం జరిగిందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ సూచికలన్నింటిలోనూ జిల్లా ఏ ప్లస్ గ్రేడ్ సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ లకు సంబంధించి మొత్తం 52 శాఖలకు గానూ, ఇప్పటివరకు 32 శాఖల నుండి లక్ష్యాలు అందాయని, మిగిలిన శాఖలు కూడా ఆయా శాఖల హెడ్ లతో మాట్లాడి లక్ష్యాల కేటాయింపును పూర్తి చేయాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఫలితాలు సాధించేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ శాఖ కు సంబంధించి గతేడాది ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో నిర్దేశించిన లక్ష్యాలను జిల్లా దాదాపు 130% అదనంగా సాధించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే నిజమైన ఫలితాలను సాధించాలని కలెక్టర్ అధికారులను



ఆదేశించారు. ప్రస్తుతం నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయంగా పామాయిల్ లేదా ఇతర ఆయిల్ పామ్ తోటలను ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నేలలో నత్రజని పెంచేందుకు వరితో పాటు పప్పుధాన్యాలు వేయాలని, ఉల్లి సాగు చేసే రైతులు తప్పనిసరిగా బీమా చేసుకునేలా చూడాలన్నారు. భవిష్యత్తులో లాభదాయకమైన పంటల వైపు రైతులను మళ్లించడంపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన శాఖల లక్ష్యాలలో భాగంగా అరటి, టమోటా, బీన్స్, పసుపు, వాము వంటి పంటల లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీఎస్పీడిసిఎల్ కు సంబంధించి పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటును పెంచాలన్నారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం, మంచినీటి సౌకర్యం పై దృష్టి పెట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లైస్ కు సంబంధించి కనెక్షన్ల లో భాగంగా మొత్తం 50,వేల కనెక్షన్ల లక్ష్యంలో భాగంగా మొదటి దశగా బీ-క్యాంప్, డాక్టర్స్ కాలనీలోని 5,వేల ఇళ్లను గుర్తించారన్నారు. మిగిలిన 45,వేల ఇళ్లను త్వరితగతిన గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వైద్య శాఖ కు సంబంధించి మాతా, శిశు మరణాల రేటు తగ్గించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గించడం, లింగ నిష్పత్తిని మెరుగుపరచడం, ఆడ శిశువుల భ్రూణ హత్యలను నివారించడం వంటి అంశాలపై ఐ.సి.డి.ఎస్ మరియు ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయాలన్నారు..అన్ని చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలను ఆపరేషన్ లోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, సిపిఓ భారతి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డి పి ఓ భాస్కర్, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డి ఈ ఓ సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

**● 133 మంది పోలీసులకు బదిలీలు**

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 22:-** సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లాలోని పోలీసు స్టేషన్ లలో ఒకే చోట 5 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ కు మొత్తం 133 మంది హాజరయ్యారు. ఇందులో 15 మంది ఎఎస్సైలు, 25 మంది హెడ్ కానిస్టేబుల్స్ ,93 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ పోలీసు సిబ్బందితో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఒకే పోలీసుస్టేషన్ లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసులకు నిబంధనల ప్రకారం పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టామన్నారు. గతంలో పని చేసిన పోలీసుస్టేషన్ లు కాకుండా , తమ స్వంత మండలం, నియోజకవర్గం మినహాయించి, ఇతర పోలీసు స్టేషన్లు ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఖాళీల




ఆధారంగా ఉన్న పోలీసు స్టేషన్ ల ను ఎంచుకోవాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహించకుండా సంతృప్తికర బదిలీలతో మరిశీత భాధ్యతగా పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందికి కోరుకున్న చోటుకే బదిలీలు జరగడంతో బదిలీల పట్ల పోలీసు సిబ్బంది అందరూ ఆనందం వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బందిని కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయడంతో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ఎస్పీ కి పోలీసు సిబ్బంది తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, డిపిఓ ఎఓ విజయలక్ష్మీ , డిపిఓ సిబ్బంది ఉన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక



## అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలి: ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 22:** నగరంలోని అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను బుధవారం మధ్యాహ్నం ఇంచార్జి కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం తింటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఒక్కొక్కరికి ఒక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. అన్నా కాంటీన్లలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

## శ్రీ రేహునుమ ఈ టెక్నో హైస్కూల్ ఘనంగా వార్షిక వేడుకలు




**రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 22:-** మండలంలోని గువ్వల చెరువు శ్రీ రేహునుమా ఈ టెక్నో స్కూల్ లో బుధవారం విద్య సంవత్సరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయులు అందరూ కూడా భాగ్య సమమై ఘనంగా నిర్వహించారు యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సలహాలు సూచనలు తీసుకొని విద్యార్థులు దినాభివృద్ధిగా నడపబోతున్న వంటి విద్య సంస్థలో విద్యార్థుల యొక్క తరగతి దూసుకు వెళుతున్నా శ్రీ రేహునుమా ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ రెహునుమా, హెడ్మాస్టర్ షేక్ దర్బార్ షావలి ఉపాధ్యాయులు శివశంకర్,కృష్ణవేణి, భాగ్య, నజిమా,అస్పియా, శ్రీలక్ష్మి ఇమ్రాన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులకు అందిస్తున్న సహకారం పట్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలపారు

## వారంలోగా ఉపాధి హామీ బకాయిల చెల్లింపు: ఏపీవో నరసింహులు



**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 22:-** జాబ్ కార్డు కలిగిన ప్రతి ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని ఏపీవో నరసింహులు తెలిపారు. బుధవారం సిద్ధవటం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కూలీల వేతనాల కోసం బడ్జెట్ విడుదల చేసిందని, గత 6 నెలలుగా ఆగిన వేతనాలు వారం రోజుల్లోపు కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. చెల్లింపుల విషయంలో కూలీలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని ఆయన స్పష్టం చేశారు

## ఉపాధి కూలీల సంఖ్య పెంచండి: డ్వామా పిడి వెంకటరత్నం



**రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** రామాపురం మండలంలో బుధవారం డ్రామా పిడి వెంకటరత్నం మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. రామాపురం మండలం నల్లగుట్ట - పల్లె గ్రామ పంచాయతీ లో జలధార -జలహారతి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న బల్లిగుట్ట చెరువు కాలువ పనిని పరిశీలించారు. మండలంలో ఉన్న 89 చెరువుల కాలువలు యందు వెంటనే పూడికతీత పనులు మాత్రమే చేసి జూన్ నెల చివరి నాటికి పూర్తి చేయాలని తెలిపారు. మరియు ఉపాధి హామీ కూలీలకు వెసవి కాలంలో పని దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. మండలంలో మరింత మంది కూలీల సంఖ్య పెంచే విధంగా, పనికి హాజరు అయిన ప్రతి కూలీకి 307 రూపాయలు వచ్చే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఏపీఓ పెంచలయ్య ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఈశా ఫౌండేషన్ వారి ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమం

- జిల్లా పోలీసు అధికారుల చేతుల మీదుగా బ్యానర్ ఆవిష్కరణ



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 22:-**జిల్లాలో ఈశా ఫౌండేషన్ నిర్వహించనున్న ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్‌ను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. కడప జిల్లా ఈశా వాలంటీర్లు బుధవారం రోజున స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయం లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు , అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) బి. రమణయ్య , డీఎస్పీ (ఏ.ఆర్) పి. నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి, కార్యక్రమం వివరాలను తెలియజేసి వారి చేతుల మీదుగా బ్యానర్‌ను ప్రారంభింపజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వ్యక్తిగత వికాసం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణలో ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు అంతఃశ్రేయస్సుని చేకూర్చే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమం మే 20 నుండి 26, 2026 వరకు నిర్మల నర్సింగ్ కాలేజీ దగ్గరున్న కెమిస్ట్ భవన్ లో నిర్వహించబడనుంది. ప్రతిరోజు ఉదయం 6.00 నుంచి 9.00 గంటల వరకు, సాయంత్రం 6.00 నుంచి 9.00 గంటల వరకు రెండు బ్యాచ్‌ల్లో తరగతులు ఉంటాయి. మే 24 ఆదివారం రోజున ఉదయం 6.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రోజు మొత్తం సెషన్ నిర్వహించబడుతుంది.అదేవిధంగా, మే 20, 2026 బుధవారం రోజున ఉదయం 6.00 నుంచి 7.15 గంటల వరకు, సాయంత్రం 6.00 నుంచి 7.15 గంటల వరకు జరిగే ఉచిత పరిచయ సెషన్‌కు అందరూ ఆహ్వానితులే అని నిర్వాహకులు తెలిపారు మరిన్ని వివరాల కోసం isha.co/iekdp లేదా 7093940863, 9381214456 నెంబర్లకు సంప్రదించవచ్చు.ఈ కార్యక్రమంలో పాల్గొని, జీవితంలో సానుకూల మార్పులు సాధించుకోవాలని నిర్వాహకులు ప్రజలను ఆహ్వానించారు.

## అశోక్ బాబుకు ఒక న్యాయం.. వెంకట్రామిరెడ్డికి మరో న్యాయమా?

- రెడ్లపై పెరుగుతున్న అన్యాయం ఖండనీయం
- రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆగ్రహం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:-**ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని,ఒకే రకమైన సమస్యపై ఇద్దరు వ్యక్తులకు రెండు వేర్వేరు న్యాయాలు అమలు చేయడం దారుణమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏపీ యన్ జి ఓ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి ఎమ్మెల్సీ పదవి పొందారని గుర్తుచేశారు.కానీ అదే సమయంలో ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన నాయకుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని అసిస్టెంట్ సెక్రటరీ పదవి నుండి డిస్మిస్ చేయడం శుద్ధ కక్ష సాధింపు చర్యేనని ఆయన విమర్శించారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు.ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచలేదని హితవు పలికారు.రెడ్లకు గౌరవం,విలువ మరియు సమాన న్యాయం ఇచ్చే ప్రభుత్వాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని రెడ్డి సోదరులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కాకర్ల వెంకట్రామిరెడ్డి పై తీసుకున్న డిస్మిస్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ఉద్యోగ సంఘాల నాయకులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలి.అన్ని కమ్యూనిటీలకు సమాన న్యాయం చేకూర్చాలి. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సుభిక్షం కోసం మహాభారత యజ్ఞం: మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 22:-** ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు మహాభారత యజ్ఞం నిర్వహించడం ఒక పుణ్యకార్యని ఒక బృహత్తర కార్యక్రమము అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రమైన రామాపురంలో 15 రోజులపాటు జరుగుతున్న మహాభారత యజ్ఞం కార్యక్రమాన్ని ప్రారంభించారు మహాభారత యజ్ఞం కార్య నిర్వహకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ రమేష్ రెడ్డి పిలుపుమేరకు మహారాభారత యజ్ఞ కార్యక్రమం జరిగే చోటికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వచ్చి పంచ పాండవులకు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాభారత యజ్ఞం 18 పర్వాలు రోజుకు ఒక్కొక్క పర్వం చొప్పున హరికథ రూపంలోనూ పౌరాణిక వేషాల రూపంలోనూ ప్రజలకు వివరించడం ఎంతో మంచి కార్యక్రమమని చెప్పారు ప్రస్తుతం ఎక్కడ చూసిన టీవీలు సెల్లులు ఎక్కువగా వినియోగిస్తున్న ఇలాంటి ఆధ్యాత్మిక పౌరాణిక ఘట్టాలు హరికథ రూపంలో కథల రూపంలో వివరించడం ఎంతో పుణ్య కార్యక్రమమని అన్నారు మహాభారతాన్ని విన్న చదివిన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్న తలంపుతో అక్కడక్కడ మహాభారత యజ్ఞాన్ని ప్రజలకు వివరింప చేయడం ఎంతో పుణ్య కార్యక్రమమని అన్నారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండి ఆ ప్రాంతానికి మేలు జరుగుతుందన్న తలంపుఇప్పటికీ ఉందని అన్నారు ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాలని చెప్పారు మహాభారత యజ్ఞాన్ని నిర్వహించడం ఎంతో సాహసోపేత విషయం అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రామాపురంలో తెలుగుదేశం పార్టీ పాత కార్యకర్త కొనసామి రామిరెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

## డి.ఆర్.ఎస్. సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్లకు సత్కారం




**హైదరాబాద్, మన జనప్రగతి ఏప్రిల్ 22:-** విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ ప్రేరేపించారు. హైదరాబాద్ నగర శివార్లలోని గుండ్ల పోచంపల్లి లో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ క్యాంపస్ లో బుధవారం డి.ఆర్.ఎస్ సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్.ఎస్ సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ల అసాధారణమైన 98.4% మార్కులతో స్కూల్ టాపర్‌గామరియు సబ్జెక్టు టాపర్ గా నిలిచిన బి. జతిన్ రెడ్డి, 97.6% మార్కులను సాధించిన రెండవ టాపర్ నైనికా ఎస్, 95.4% మార్కులతో సంయుక్తంగా మూడవ టాపర్ స్థానాన్ని సాధించిన కె. హిమానీష్ మరియు కెల్వినా టి, గణితశాస్త్రంలో 95 మార్కులతో సబ్జెక్ట్ టాపర్‌గా నిలిచినా అక్షాంత్ కె, ఐటీలో వందకు వంద మార్కులు సాధించిన బి. వెంకట కృష్ణ, ఎ. దీత్య రెడ్డి లను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను వారి అద్భుతమైన విజయానికి అభినందించి, భవిష్యత్తులో వారి విద్యాభ్యాసంలో మరింత కష్టపడి పనిచేయాలని ప్రోత్సహించారు. విద్య తోపాటు స్కిల్ మరియు సెల్ఫ్ డెవలప్మెంట్ నేర్చుకొని దేశానికి బాధ్యతాయుతమైన, ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని ఆయన సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ సీబీఎస్ఈ కో ఆర్డినేటర్ మేరీ తనూజ, హెచ్.ఓ.డి బోర్డింగ్ రాజేందర్ ప్రసాద్, టీచర్స్ లు పాల్గొన్నారు.

## ఇప్పట్లలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**లింగాల మన జనప్రగతి ఏప్రిల్ 22:-**మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటల నుంచి సుమారు 3గంటల పాటు పర్యటన సాగింది. ఇప్పట్ల గ్రామానికి చెందిన వైకాపా నేత సుధాకర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఇప్పట్ల గ్రామంలోని సుధాకర్ రెడ్డి ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ అధైర్య పడవద్దని తమ వంతు సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అలాగే ఇటీవల అదే గ్రామానికి చెందిన మార్తాల పుల్లారెడ్డి కుమారుడు మార్తాల విష్ణు వర్ధన్ రెడ్డి, అమృతం రెడ్డిల వివాహం జరిగింది. విషయం తెలుసుకున్న వైఎస్ జగన్ వారి ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్ జగన్ వెంట కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి వేంపల్లి సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న మండల పరిధిలోని కార్యకర్తలు నాయకులు అభిమానులు, ఇతర ప్రాంతాలకు చెందిన వైకాపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పిద్దాం



**సిద్దవటం మన జనప్రగతి ఏప్రిల్ 22:-** విద్యార్థుల ప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బలమైన పునాది అని యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సమీర్ బాషా పేర్కొన్నారు. 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా సిద్ధవటం మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల మేధో వికాసానికి, సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తాయని అన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడమే కాకుండా, సవాళ్లను ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యా వాతావరణం అందుబాటులో ఉందని చెప్పారు. ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, రవిశంకర్, సిరాజుల్లా, రామయ్య, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పేద, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పాఠశాలలు ఆశాదీపాలని, ఇటువంటి విద్యాసంస్థలను కాపాడుకోకపోతే సమాజ భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల వయస్సున్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సౌకర్యాల గురించి వారు వివరించారు.మూలపల్లి, ఎస్. రాజంపేట, వంటటిపల్లి, జంగాలపల్లి, వెలుగుపల్లి, మాధవరం, భాకరాపేట, కానపురం, కొమ్మనాయనిపల్లి గ్రామాలను సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్యతో పాటు ఉపాధ్యాయులు సమీర్ బాషా, రామసుబ్బారెడ్డి, రవిశంకర్, రామయ్య, సిరాజుల్లా, చంద్రశేఖర్, షేక్ మౌలాలీ, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం భాస్కర్ రావుకు కన్నీటి నివాళి..

- ఆకాల మరణంపై విషాదం
- డాక్టర్ దాస రవిశంకర్,జనసేన నేతల సంతాప సందేశాలు



**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 22:-**జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్ రావు మృతి తీరని లోటు అని జనసేన పార్టీ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని కొనియాడారు.ఆయన ఆకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ,పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
23 -04-2026

# భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు


● టిటిడి ఈవో ఎం. రవిచంద్ర. ● పిఏసి-1, ఆస్థాన మండపాల ఆధునీకరణ ● శ్రీవారి సేవ వ్యవస్థ బలోపేతం ● భక్తుల అభిప్రాయాలతో సేవల మెరుగుదల



**తిరుమల మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** శ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు మరియు ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు.భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు.తిరుమలలో నెయ్యి నిల్వ ట్యాంకులు, ముడి సరుకుల గోదాముల సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త గోదాములు నిర్మించాలని, పెండింగ్ వ్యర్థాలను త్వరగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఏసి-1, ఆస్థాన మండపాలను ఆధునికీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.శ్రీవారి సేవ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఇతర ఆలయాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సిపిఆర్వో డా. టి.రవికి సూచించారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ నిపుణుల సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.ఈ సమావేశంలో టిటిడి కళ్యాణ మండపాల నిర్వహణ, ఎస్వీబీసీ, స్విమ్స్, ఎఫ్ ఎం ఎస్, వసతి గృహాలు, ఎస్ ఎస్ డి, ఎస్ ఈ డీ, శ్రీవాణి దర్శనం టికెట్ల జారీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎం.శరత్, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, సీఈ టి వి సత్యనారాయణ, అడిషనల్ ఎఫ్.ఏ.సి.ఏ.వో రవిప్రసాద్, ఇంఛార్జి లా ఆఫీసర్ వెంకట సుబ్బానాయుడు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

● ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధమ ధ్యేయం: టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:-**స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి చొరవ తీసుకున్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు.ప్రజాదర్బార్‌కు విచ్చేసిన బాధితులతో బీటెక్ రవి నేరుగా మాట్లాడారు.విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై అందిన వినతులను ఆయన సావధానంగా పరిశీలించారు. కొన్ని సమస్యలపై తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అని పులివెందుల అభివృద్ధి,ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని,ప్రతి వినతిని పరిష్కరించే వరకు వెన్నంటే ఉండి పోరాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు మరియు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# పులివెందుల టూ ఇప్పట్ల.. వైఎస్ జగన్ పర్యటనకు జనజాతర

ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...

భరోసా ఇస్తూ సాగిన జగన్ రెండో రోజు పర్యటన



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన రెండో రోజు ఉత్సాహంగా సాగింది. పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయనకు పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.పులివెందుల నుండి లింగాల మండలం ఇప్పట్ల వరకు సాగిన ఈ ప్రయాణంలో దారి పొడవునా అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.దారి పొడవునా జగన్ కి పూలమాలలు, నినాదాలతో ఘనస్వాగతం పలికారు.ప్రజల కోరిక మేరకు పలుచోట్ల వాహనాన్ని ఆపి, వారిని చిరునవ్వుతో పలకరిస్తూ జగన్ ముందుకు సాగారు.పర్యటనలో భాగంగా జగన్ సామాన్య ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పలువురు తమ విన్నపాలను అందజేయగా,వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఇప్పట్ల గ్రామంలో దివంగత నేత సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు,ఇతర ముఖ్య నాయకులు జగన్ వెంట ఉన్నారు.జగన్ పర్యటనతో పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

● అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:-** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంధుల ఆశ్రమం నందు ఘనంగా అన్నదాన కార్యక్రమం మధుసూదన్ రెడ్డి తండ్రి తూగుట్ల రామచంద్రారెడ్డి ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా ఆశ్రమవాసులకు భోజనాలను వడ్డించారు.తన కుమారుడు ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రియాజ్,శివ,ఫయాజ్,శ్యామ్, నిఖిల్,అక్రమ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాజకీయ రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్న మధుసూదన్ రెడ్డికి సోషల్ మీడియా వేదికగా మరియు వ్యక్తిగతంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కె.వి.పల్లిలో బాల్యవివాహాలు టీనేజ్ గర్భధారణపై అవగాహన




**కె.వి.పల్లి, మన జనప్రగతి ఏప్రిల్ 22:-** కె.వి పల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో బాల్యవివాహాలు మరియు టీనేజీ గర్భధారణ నివారణపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో రాజమ్మ అధ్యక్షత వహించారు. ఎంపీడీవో సుధాకర్, ఎంఈఓ రెడ్డి భాష, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అన్నపూర్ణ, భారతి, శంకరమ్మ, మెడికల్ ఆఫీసర్ రేష్మ, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, పోలీస్ విభాగం సిబ్బంది, సోషల్ వర్కర్లు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఏప్రిల్ 9 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్వాడా కార్యక్రమం భాగంగా తల్లిశిశు పోషణ, చిన్నారుల మెదడు అభివృద్ధి ప్రారంభ దశ ప్రేరణ, అంగన్వాడీలకు సమాజ మద్దతు సమీకరణ వంటి అంశాలపై చర్చించారు. పిల్లలు మొబైల్, టీవీ వినియోగాన్ని తగ్గించడంలో తల్లిదండ్రులు మరియు సమాజ పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. టీనేజ్ గర్భధారణ ఎక్కడ ప్రారంభమవుతుందో, పెద్దల విద్య (అడల్ట్ ఎడ్యుకేషన్) ద్వారా అవగాహన కల్పించడం, బాల్యవివాహాల దుష్ప్రభావాలు, చదువు ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై నిపుణులు వివరణ ఇచ్చారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త, ఏఎన్ఎం, ఆశా వర్కర్ తమ గ్రామాల్లో హోం విజిట్ల ద్వారా తల్లిదండ్రులకు బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణ నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రాబోయే జనగణనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, స్వయంగా నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. గ్రామ స్థాయిలో సమాజ భాగస్వామ్యంతో బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణలను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# మోదీపై దుర్భాషలు ఖర్గే చిత్రపటం దహనం చేసిన పత్తికొండ బీజేపీ నాయకులు



**పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 22-** పత్తికొండలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు కరణం నరేష్ నాయకత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ;పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, పత్తికొండలోని నాలుగు స్తంభాలు వద్ద ఖర్గే చిత్రపటాన్ని దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి బ్రహ్మయ్య మాట్లాడుతూ: దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం అత్యంత దురదృష్టకరం మరియు ఖండనీయమని తెలిపారు.ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను అవమానించే చర్యలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎప్పటికప్పుడు దేశ గౌరవాన్ని కాపాడటానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ నాయుడు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, అసెంబ్లీ లీగల్ సెల్క్ కన్వీనర్ అడ్వకేట్ నాగేష్ , మండల ప్రధాన కార్యదర్శి మాలేకర్ వీరేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర, పందుకోన గోపాల్, ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి భగవాన్ రావు, గోరంట్ల కరణం చంద్రన్న తదితరులు పాల్గొన్నారు

# హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు చేసిన చిన్న చౌకు పోలీసులు



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 22:-** పాతకడప ఏరియా, వాటర్ గండి గ్రామానికి చెందిన ఆవుల గురుక్రిష్ణకు తన తమ్ముడు ఆవుల గురుబాబుకు ఉమ్మడి ఆస్తి భాగ పరిష్కారాల విషయమై ఉన్న మనస్పర్ధలు ఉన్నాయని, సదరు విషయాలను మనసులో పెట్టుకొని 19.04.2026 వ తేదీన రాత్రి ఆవుల గురుక్రిష్ణను అతని తమ్ముడు ఆవుల గురుబాబు మరియు గురుబాబు బామర్ది బోనం వెంకటేష్ లు చంపాలనే ఉద్దేశంతో కత్తికొడవలి మరియు కట్టెతో దాడి చేసి హత్యాప్రయత్నము చేసి గాయపరిచినారని ఆవుల గురుక్రిష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై.ప్రతాప్ రెడ్డి కేసు నమోదు చేసి, సదరు కేసులో ముద్దాయిలు అయిన ఆవుల గురుబాబు మరియు బోనం వెంకటేష్ లను ఈ దినం అనగా 22.04.2026 వ తేదీన ఉదయం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనదని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఎస్సై .ప్రతాప్ రెడ్డి తెలియచేయడమైనది.

# ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ నూతన డైరెక్టర్‌గా గడ్డం విజయ్ ప్రకాష్



**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 22:-** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయి ట్రిపుల్ ఐటీ (ఆర్కే వ్యాలీ) నూతన డైరెక్టర్ గా ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం విజయ్ ప్రకాష్ ను నియమిస్తూ బుధవారం ఆర్జీయూకేటీ ఉన్నతాధికారులు జారీ చేశారు. గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆర్జీయూకేటీ ఉప కులపతి, ఆర్కేవ్యాలీ, శ్రీకాకుళం డైరెక్టర్లును నూతనంగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్జీయూకేటీ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఐఐటి కాన్పూర్ లో కెమిస్ట్రీ డిపార్ట్ మెంట్ కు సంబంధించిన రసాయన విభాగంలో హెచ్ ఏ జీ గా పని చేస్తున్న ప్రొఫెసర్ మద్దాలి లక్ష్మి నారాయణరావును ఆర్జీయూకేటీ ఉప కులపతిగా నియమించడం జరిగింది. అలాగే ఐఐటి హైదరాబాద్ లోని రసాయన ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గిరిధర్ మద్రాస్ ను శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి డైరెక్టర్ గా నియమించాగా ఐఐటి ఢీల్లీ భౌతిక శాస్త్ర విభాగంలో హెచ్ ఏజీగా ఉన్న ప్రొఫెసర్ గడ్డం విజయ్ ప్రకాష్ ను ఇడుపులపాయి (ఆర్కే వ్యాలీ) ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ గా నియమించినట్లు ఆర్జీయూకేటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా డైరెక్టర్లు, ఉపకులపతిగా నియమించిన అధికారులు ఆయా హోదాలో 3 సంవత్సరాల పాటు పదవిలో ఉంటారని ఆర్జీయూకేటీ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులలో తెలిపారు.

# నేడు ప్రజా దర్బార్!

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 22:-** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నేటి ఉదయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశమని, ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామని, ప్రజా దర్బార్ నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ని స్వయంగా కలవడానికి వచ్చే ప్రజలు వారి ఆధార్ కార్డును మరియు రేషన్ కార్డును తీసుకొనిరావల్సిందిగా కోరుచున్నామని పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# కాలువ పనులు,రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని ద్వారకానగర్ నందు కాలువ పనులు 16 లక్షల రూపాయలతో,ఆచార్యకాలనీ నందు రోడ్డు పనులు 12 లక్షల రూపాయలు పంచాయతీ నిధులతో భూమి పూజ చేసిన నాయకులు నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,బచ్చల ప్రతాప్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సీఐగా పి. వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



**ఒంటిమిట్ట మన జనప్రగతి ఏప్రిల్ 22:-** కర్నూలు రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్ ఆదేశాల మేరకు జరిగిన బదిలీల్లో భాగంగా, ఒంటిమిట్ట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి. వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక సీఐ కార్యాలయంలో రిజిస్టర్‌లో సంతకం చేసి ఆయన రిపోర్ట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని, చట్టవిరోధ పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## భూమికి నష్టం కలిగించే వస్తువులను తొలగించాలి



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 22:–** భూమికి నష్టం కల్గించే వస్తువులను తొలగించే బాధ్యత అందరిపై ఉందని బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ ఆచార్య ఏ మధుసూదన్ రెడ్డి అన్నారు. దరిద్ర దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో బుధవారం ప్లాస్టిక్ ఇతర వ్యక్తపదార్ధాలను తొలగించే కార్యక్రమాన్ని సహచర అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. భూమికి నష్టం కలిగించే వస్తువులు, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్ కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నజీర్ అహ్మద్, డాక్టర్ వెంకట్ రామ్, డాక్టర్ టి. లక్ష్మీప్రసాద్, డాక్టర్ రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కర్ రావు మరణం పట్ల వైయస్ జగన్ సంతాపం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:–**మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు మృతి చెందడంపట్ల మజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కర్ రావుది ఒక విశిష్టమైన స్థానమని జగన్ కొనియాడారు. రాజకీయాల్లో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం, ప్రజాసేవ పట్ల ఆయన కనబరిచిన నిబద్ధత రాబోయే తరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.సీనియర్ నాయకుడిగా నాదెండ్ల మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని జగన్ అభివర్ణించారు.మరణించిన నాదెండ్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ,ఈ కష్టసమయంలో వారికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## గృహ, జనగణన స్వీయ నమోదుపై వైవీయులో అవగాహన




**కడప, మన జనప్రగతి, ఏప్రిల్,22:–**గృహ, జనగణన స్వీయ నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ త్వరితగతిన పూర్తి చేయాలని జనగణన మాస్టర్ ట్రైనర్లు , వై వి యు ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు, డాక్టర్ తుమ్మలూరు సుదర్శన్ రెడ్డి తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సేనేట్ హాల్లో బుధవారం గృహ, జనగణన స్వీయ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తమ కుటుంబ వివరాలు ప్రభుత్వ అధికారిక పోర్టల్ లో నమోదు చేసుకునే విధానం పైన అవగాహన కల్పించారు.

## గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 22–** గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే. ప్రొద్దుటూరు సంబంధించి 72 మొబైల్స్, రాజుపాలెం సంబంధించి 25 వివోఏ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏపిఎం వెంకట రమణ,రాజుపాలెం ఏపిఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రతా పరిపాలన లోపాలపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు



**మదనపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 22:–** పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యాశాలలో భద్రతా, పరిపాలనలో లోపాలు తీవ్రమైయ్యాయని మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ శ్రీ శివ్ నారాయణ శర్మకి మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యులు నిర్ణీత సమయానికి హాజరు కావడం లేదని జూ=మీా మధ్యాహ్నం 2 గంటలకె విడుదలకు దుమ్మా కొట్టి వెళతారని ఓ.పి.కి వచ్చే రోగులకు వైద్యం అందించడంలో వైద్యులు అంకితభావంతో విధులు నిర్వహించడంలేదని అత్యవసర వేళ ఆసుపత్రికి వచ్చే రోగులకు జబ్బుకు సంబందించిన వైద్యులు ఉన్నా రోగులను అక్కడి నుండి పెద్ద ఆసుపత్రులకు రేఫర్ చేస్తున్నారని స్కానింగ్ ల కొరకు ప్రభుత్వ వైద్యుల బృందం నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ కి రోగులను పంపిస్తున్నారని ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదన్న ఉత్తర్వులను తుంగలో తొక్కి వారి సొంత ఆసుపత్రులు నిర్వహిస్తున్నారని చాలిచాలని జీతాలతో ఆసుపత్రి నందు పనిచేసే పారిశుధ్య కార్మికులను చులకన భావంతో చూస్తూ సెలవులను నియమ నిబంధనలకు లోబడి ఇవ్వకుండా ఆసుపత్రి నందు సరిపడ సిబ్బందిని నియమించకుండా ఉన్న సిబ్బందికి అన్ని పనులు పురమాయిస్తున్నారని అధికార దర్పం కనబరుస్తూ పారిశుధ్య కార్మికులను మానసికంగా, శారీరకంగా, ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోగ్యం బాగలేకపోయినా కార్మికులకు ఇవ్వవలసిన సెలవులు ఇవ్వకుండా వారిపట్ల నియంత ధోరణితో వ్యవహరిస్తున్న ఏజెన్సీ వారు కూడా కార్మికుల బాగోగులను పట్టించుకునే పరిస్థితి లేదని గతంలో భద్రతా సిబ్బంది ఆసుపత్రిలో మద్యం సేవించి విధులు నిర్వహించినా, పట్టపగలే ద్విచక్ర వాహనం చోరికి గురైన భద్రతా సిబ్బందిపై కానీ ప్రాతినిధ్య సంస్థపై ఎలాంటి చర్యలు లేవు అటు ఆసుపత్రిలో భద్రతా నిర్లక్ష్యంపై మరియు పరిపాలనలో లోపభూయిష్టంపై తగు చర్యలు తీసుకోని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు

## జలధార జలహారతితో కంచాలమ్మ గండి చెరువుకు పునర్జీవనం కల్పించాలి

**● మాండవ్య నది అభివృద్ధికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిశానిర్దేశం ● సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, మన జనప్రగతి ఏప్రిల్ 22:–**జిల్లాలో జలవనరుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “జలధార జల హారతి” కార్యక్రమానికి భాగంగా రాయచోటి మండలం ఎగువ అబ్బవరం వద్ద ఉన్న కంచాలమ్మ గండి చెరువును బుధవారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇరిగేషన్, డ్వామా అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మాండవ్య నది నుంచి చెరువుకు వచ్చే నీటి ప్రవాహ మార్గాన్ని పరిశీలించి, ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మాండవ్య నదిని పూర్తిగా శుభ్రపరిచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నదిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త చెక్ డ్యాములు నిర్మించడం, ఇప్పటికే దెబ్బతిన్న చెక్ డ్యాములను మరమ్మతు చేయడం ద్వారా నీటి నిల్వ పెంపుతో పాటు భూగర్భ జలాల స్థాయిని గణనీయంగా పెంచవచ్చని ఆయన పేర్కొన్నారు.కంచాలమ్మ గండి చెరువుకు నీరు చేరే సప్లై ఛానల్‌ను సరిచేసి, ఎక్కడైనా అడ్డంకులు ఉన్నా తొలగించి, నీటి ప్రవాహం నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్‌ను కోరారు. చెరువు పునరుద్ధరణతో పరిసర ప్రాంతాల్లో వ్యవసాయానికి ఊతం లభించడంతో పాటు తాగునీటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా మాండవ్య నదిని కేవలం నీటి వనరుగా మాత్రమే కాకుండా, అందంగా తీర్చిదిద్దేలా బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. గాలివీడు రింగ్ రోడ్ సమీపంలో ఉన్న ట్యాంకును కూడా కలెక్టర్ తో కలిసి మంత్రి పరిశీలించి, నీటి ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.మంత్రిగారి సూచనల మేరకు చేపట్టాల్సిన అన్ని పనులపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి, తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ అంశాలలో వేగవంతమైన చర్యలు తీసుకొని, జలధార కార్యక్రమాన్ని ఫలితాల ఆధారితంగా విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.జలధార కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలు చేసి విజయవంతం కావడంలో కృషిచేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు రిటైర్డ్ ఇరిగేషన్ అధికారి వెంకట్రామయ్యను మంత్రి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, డ్వామా మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం: థర్మల్ ప్రాజెక్టు ఏడిఈ పోలిశెట్టి ఓబులేసు



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 22:–** నగరంలోని స్థానిక గాంధీనగర్ స్కూలు నందు వైబ్రేట్ ఆఫ్ కలం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కడప కోఆర్డినేటర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా థర్మల్ ప్రాజెక్టు ఏడి పోలిశెట్టి ఓబులేసు పాల్గొంటూ మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం మరియు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్వి రమణ మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 22 వరకు 13 జిల్లాలు సైక్రయాత్రతో తిరుపతి టు విశాఖపట్నం వరకు దిగజంగా పూర్తి చేయడం జరిగింది వైబ్రేట్ కలం ఫౌండేషన్ విజయ్ కాలాం ఈ అరుదైన ఘట్టం పూర్తి చేశారు ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాలకు బానిసగా కాకుండా మంచి భవిష్యత్తు కొరకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు నాగమణి మేడం మాట్లాడుతూ నాటి పిల్లలు రేపటి పౌరులు అన్నారు ఈనాటి పిల్లల్లో ఇలాంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈగల్ టీం తరుపున ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో టీం లీడర్ బాలాజీ రెడ్డి స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని 100 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శించడం జరిగినది

## గుండ్లూరులో చెన్నకేశవ స్వామి, అమ్మవారి ఆలయాల పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి శంకుస్థాపన



**కలికిరి, మన జనప్రగతి ఏప్రిల్ 22:–** పీలేరు నియోజకవర్గం, కలికిరి మండలం, గుండ్లూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానము ఆలయ పునరుద్ధరణ మరియు శ్రీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గుండ్లూరు గ్రామ ప్రజలతో కలిసి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “పురాతన ఆలయాలను పునరుద్ధరించడం, కొత్త ఆలయాలు నిర్మించడం దైవ కార్యం. గుండ్లూరు గ్రామానికి చెన్నకేశవ స్వామి, అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయి. ఆలయాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది“ అని తెలిపారు.దేవాదాయ శాఖ తరపున కోటి 20లక్షలు మంజూరు అయ్యింది. ఆలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయచోటి మన జనప్రగతి ఏప్రిల్ 22:–**రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బుధవారం సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ మాట్లాడుతూ సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ పుట్టినప్పటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన,కార్మిక వర్గం పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశ వ్యాప్తంగా విస్తరించడం జరిగిందన్నారు.నిరంతరం పేద ప్రజలు,కార్మికులు,కర్షకులు, అసంఘటిత కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని ఆయన గుర్తు చేశారు.అన్నమయ్య జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి మరింత ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అదే విధంగా బీహార్ లో పార్లమెంటు స్థానాలు,అసెంబ్లీ స్థానాలు కూడా మన పార్టీకి ఉన్నాయన్నారు.అలాగే జార్ఖండ్లో రెండు అసెంబ్లీ సీట్లు ఉన్నాయన్నారు.ఈ రకంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పశ్చిమబెంగాల్,కేరళ,అస్సాం, తమిళనాడు రాష్ట్రాలలో మన పార్టీ ఎన్నికల బరిలో నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నీలావతి,సుజాత,పార్టీ నాయకులు పెద్దన్న, చలపతి,మల్లికార్జున,రామానుజులురెడ్డి, శేఖర్,రెడ్డిప్రసాద్,సుబ్బమ్మ,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌కు వేద పండితుల ఆశీర్వచనాలు: సీతారాముల ప్రసాదం అందజేత




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:–**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన పులివెందుల నివాసంలో వేద పండితులు కలిసి ఆశీర్వచనలు అందజేశారు. కోదండ రామాలయానికి చెందిన పండితులు ప్రత్యేకంగా విచ్చేసి వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆయనకు ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సీతారాముల కల్యాణానికి సంబంధించిన ముత్యాల తలంబ్రాలను, పవిత్ర ప్రసాదాన్ని పండితులు వైయస్ జగన్‌కు అందజేశారు. కడప జిల్లా అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్షులు విజయ్ బట్టర్ ఆధ్వర్యంలో పండితులందరూ ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షిస్తూ వేద ఆశీర్వచనం చేశారు.ఈ భేటీలో ఆలయాల పవిత్రత,ఆగమ శాస్త్రాల పరిరక్షణ,మరియు భారతీయ సంప్రదాయాల ప్రాముఖ్యతపై వైయస్ జగన్ పండితులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.దేవాలయాలలో నిత్య పూజలు,ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించినప్పుడే ఆధ్యాత్మిక విలువలు తరతరాలకు అందుతాయని పేర్కొన్నారు.ఆలయాల అభివృద్ధికి,వేద విద్యను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం గతంలో విశేష కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు.అనంతరం వేద పండితులను వైయస్ జగన్ ఆత్మీయంగా సత్కరించి,వారి ఆశీస్సులను వినమ్రంగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## జనగణన సర్వేపై అధికారుల సమావేశం



**బొమ్మనహల్ మన జనప్రగతి ఏప్రిల్ 22:–**మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో తహశీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో జనగణన సర్వేకు సంబంధించిన అవగాహన సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..జనగణన సర్వే దేశ అభివృద్ధికి కీలకమైనదని, ప్రభుత్వం రూపొందించే పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఇది ప్రామాణికంగా ఉపయోగపడుతుందని తెలిపారు.సర్వే నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఖచ్చితమైన సమాచారం సేకరించాలని,ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ వివరాలు,ఆర్థిక స్థితి,విద్య,ఉపాధి తదితర అంశాలను సరిగా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారికి సర్వే ప్రాముఖ్యతను వివరించాలని చెప్పారు.అలాగే సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని ప్రజలకు తెలియజేయాలని,ఎలాంటి అపోహలు లేకుండా సహకారం అందించేందుకు చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు.నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి చేయాలని,ఈ కార్యక్రమంలో ఎనిమినేటర్స్,సూపర్వైజర్లు,పలు శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి వెంకటనాయుడు చేసిన సేవలు అమూల్యమైనవి: ఎంఈఓ రామానాయుడు




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:**–పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంబూరి వెంకటనాయుడు పదవీ విరమణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. సి.రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర,మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో వెంకటనాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ -2) శ్రీ ఎస్.రామానాయుడు మాట్లాడుతూ వెంకటనాయుడు తన 37 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో గణిత ఉపాధ్యాయుడిగా, ఏం ఆర్ పి గా విద్యార్థుల చైతన్యానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ,అందరితో కలుపుగోలుగా ఉంటూ వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు.సింహాద్రిపురం,లింగాల మండలాల విద్యాశాఖాధికారులు శారదదేవి,రామకృష్ణయ్య, విశ్వనాధరెడ్డిలు మాట్లాడుతూ వెంకటనాయుడు విద్యా రంగానికి అందించిన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.విశ్రాంత ఉపాధ్యాయులు సజ్జల రమణారెడ్డి,బండి సుధాకర్ రెడ్డి,నారాయణ స్వామి తదితరులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,నాగిరెడ్డి,ఎ.సి. గంగిరెడ్డి,ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి, దాదాపీర్ తదితరులు వెంకటనాయుడు వ్యక్తిత్వాన్ని కొనియాడారు.కార్యక్రమం చివరలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్ రెడ్డి,అంగడి నాగేంద్ర,సూర్యుడు నాయక్, మధుసూదన్ రెడ్డి,నాగరాజు నాయక్,వల్లి సాహెబ్, శ్రీనివాసులు,బాలయ్య,జార్జ్, సరోజవాణి,విజయలక్ష్మి మరియు విద్యార్థులు కలిసి వెంకటనాయుడు దంపతులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు తమ ప్రియతమ గురువుకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# మహిళాలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## మహిళలు శక్తివంతంగా ఉంటేనే దేశం బాగుంటుంది

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి: పులివెందుల డిఎస్పీ మురళి నాయక్






**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 22:** ప్రతి మహిళ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి,మహిళలు శక్తి వంతంగా ఉంటేనే దేశం బాగుంటుందని అందుకోసమే పోలీస్ శాఖ మహిళాల భద్రత కోసం పాటు పడుతున్నదని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. కడప పోలీస్ ఆధ్వర్యంలో మహిళ భద్రతపై బుధవారం స్థానిక ఎంఎంఆర్ కళ్యాణమండపంలో మహిళాలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళాలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని కోరారు. బాలికలకు ఇన్ స్టా గ్రాం ను నమ్మరాదని చెప్పారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసు సహాయం తీసుకోవాలని సూచించారు. మహిళల రక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశలో బాలికలు తప్పు చేస్తే జీవితం నాశనం అవుతుందని చెప్పారు. సిఐ నర్సింహులు మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని చెప్పారు. అలాగే అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని తెలిపారు. పాఠశాలలకు వెళ్లేటప్పుడు అబ్బాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికలు వారి హద్దులో ఉండాలని కోరారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లుకు వెంటనే ఫోన్ చేయాలని కోరారు. మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాను నమ్మరాదని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాయార్ హుస్సేన్, శ్రీనువాసరావు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాల సంస్కృతి వైఎస్ఆర్సిపి వారిదే




**కడప మన జనప్రగతి ఏప్రిల్ 22:**– హత్య రాజకీయాల సంస్కృతి వైసిపి వారిదే అని కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి బుధవారం నగరంలోని బిల్డప్ సర్కిల్ వద్ద ఉన్న కొత్త ఎస్టేట్లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్య రాజకీయాలనేది వైసిపి వారి నర నరాల్లో జీర్ణించుకుని ఉందని నాటి వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి నేటి దస్తగిరి హత్య కేసు వరకు హత్యలు చేసేది వారే సాక్షాలను సాక్షులను తొలగించేది వారే అది నేటికీ రుజువు అయిందని ఆయన తెలిపారు. దస్తగిరి నీ హత్య చేసిన హంతకులు బండి నిత్యానంద రెడ్డి కలిసి నువ్వు చెప్పినట్టే హత్య చేశాము మా డబ్బులు మాకు ఇయ్యి అని కలిసింది నిజం కాదా అందుకు కాల్ డేటా లేదా నిందితులు చెప్పలేదా అని వారు తెలిపారు. ఈ నిత్యానంద రెడ్డి కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డికి అత్యంత సన్నిహితులు కాదా వారి ఆదేశాలు మేరికే ఈ హత్య చేశారని తెలియలేదా. ముందు గంజాయి బ్యాచ్ చిల్లర గలాట వలన ఈ హత్య జరిగిందని వారే ప్రచారం చేసి వారి హత్య గావించబడిన దస్తగిరి ఇంటికి పదే పదే పరామర్శకు వెళ్లలేదా దేశంలో మరి ఎక్కడ ఇలాంటి రాజకీయం జరగలేదని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఐఏఎస్ ఐపిఎస్ ఆఫీసర్లతో మీటింగ్ పెట్టుకుని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా పరిపాలన జరగాలని బాధ్యతలు న్యాయం చేయాలని చెప్తున్నారు కాబట్టి ఈ హత్యలు కూడా దోషులు ఎంత పెద్ద తలకాయలు అయినా వారి కఠిన శిక్ష పడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో 'గ్రాడ్యుయేషన్ డే'

## సొంత ఖర్చులతో వేడుకలు నిర్వహించిన ఉపాధ్యాయులు

## ప్రతిభావంతులకు నగదు బహుమతులు పంపిణీ చేసిన హెచ్ఎం





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 22:**–స్థానిక రమణప్ప సత్రం నందలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 5వ తరగతి విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ డే' మరియు వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు మాత్రమే పరిమితమయ్యే ఈ సంస్కృతిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల ఎంఈఓ-1 చంద్రశేఖర్ రావు, ఎంఈఓ-2 రామానాయుడు హాజ రయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వద్ది వరలక్ష్మి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ టెస్ట్' నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 7,500 నగదు బహుమతులను అందజేశారు. అలాగే ఎస్ఏ-2 (ఫా-2) పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి,అత్యధిక హాజరు శాతం ఉన్న పిల్లలకు ఆయా తరగతి ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.పాఠశాల పురోగతి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు,నృత్యాలు, పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సూర్యనారాయణ రెడ్డి,సుమాంజలి,శిరీష, ఫారీదా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరగా హెచ్ఎం వరలక్ష్మి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పాల్తూరు 4వ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్షోత్సవాలు



**ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 22:**– ఉరవకొండ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ ఆదేశాల మేరకు, పాల్తూరు సెక్టార్ పరిధిలోని పాలూరు 4వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెనిడియం సూపర్ వైజర్ పుష్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పతో పాటు ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు దుర్గ, మల్లేశ్వరి, రాధ, ఆదిలక్ష్మి, నాగవేణి, లక్ష్మీదేవి మరియు హెల్పర్లు పాల్గొన్నారు.**ముఖ్య అంశాలు మరియు కార్యకలాపాలు:జ్ఞానప్రేరణ మరియు పాఠశాల సంసిద్ధత:**చిన్నపిల్లల్లో ఆలోచనా శక్తిని, గుర్తింపు శక్తిని పెంపొందించేలా రంగులు, ఆకారాలు, సంఖ్యలు మరియు అక్షరాలపై ఆటల ద్వారా విద్యాబోధన చేశారు. పజిల్స్, మ్యాచింగ్ గేమ్స్ మరియు కథల ద్వారా మెదడు అభివృద్ధికి తోడ్పడేలా "ఆటపాటల ద్వారా చదువు" అనే విధానాన్ని వివరించారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, పాఠశాలకు వెళ్లే ముందు అలవరచుకోవాల్సిన క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. **తండ్రుల భాగస్వామ్యం నాన్నతో కథల సమయం:**ఈ నాటి కార్యక్రమంలో భాగంగా పిల్లల తండ్రులు కూడా హాజరయ్యారు. తండ్రులు పిల్లలతో కలిసి ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువులతో బొమ్మలు తయారు చేయడం, సృజనాత్మక ఆటలు ఆడటం వంటి కార్యక్రమాలు చేపట్టారు. "నాన్నతో కథల సమయం" ద్వారా పిల్లల్లో భాషా నైపుణ్యాన్ని, ఊహాశక్తిని పెంచవచ్చని అధికారులు సూచించారు. తండ్రులు చురుగ్గా పాల్గొనడం వల్ల పిల్లలతో భావోద్వేగ బంధం బలపడుతుందని వివరించారు.**పర్యవేక్షణ మరియు క్షేత్రస్థాయి పరిశీలన** అంగన్‌వాడీ కేంద్రంలోని సేవల నాణ్యతను, పిల్లల హాజరును మరియు పోషకాహార రికార్డులను అధికారులు పరిశీలించారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్యం, పోషణ స్థితిగతులపై ఆరా తీశారు. పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు బాలల సంరక్షణపై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సేవల అమలును మెరుగుపరిచేలా చర్యలు చేపట్టారు.

# సహకార శాఖ కమిషనర్‌ను కలసిన తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు

- **వీలైనంత త్వరగా కొత్త జీతాలు వచ్చేలా చర్యలు: కమిషనర్ హామీ..**



**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 22:**– తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కోఆపరేటివ్ అర్ సి ఎస్ కమిషనర్ అహ్మద్ బాబును తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు కలసి అభ్యర్థించారు. బుధవారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం నేతృత్వంలో తిరుపతి కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు రాష్ట్ర సహకార కమిషనర్ అహమ్మద్ బాబు ను కలసి తమ సమస్యలను వినతి పత్రం రూపంలో అందజేశారు. తక్కువ జీతాలతో ఆర్థిక భారం వల్ల కుటుంబ పోషణ భారం అవుతుందని, 11 సంవత్సరాలుగా పిఆర్సి తో కూడిన జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు పాలకవర్గం తమ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, జీతాలు పిఆర్సి తో కలిపి ఇస్తామని హామీ ఇచ్చి తీరా జనరల్ బాడీ సమావేశం దగ్గరికి రావడంతో పాలకవర్గం చేతులెత్తేసారని కమిషనర్ కు వివరించారు. మా జీవితాలలో వెలుగులు నింపాలన్నా,ఆర్థిక కష్టాలు తీరాలన్న కమిషనర్ చొరవ తీసుకొని కొత్త జీతాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలు విన్న కమిషనర్ అహ్మద్ బాబు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను వివరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘ నేతలు సురేష్, మిట్టపల్లి చంద్రబాబు లు తెలిపారు.

# మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి మన జనప్రగతి 22:**–రాయచోటి పట్టణం వరిగ రోడ్డులోని భరత్ గార్డెన్స్ నందు పాత రాయచోటి వాస్తవ్యులు మండ్ల మహేష్ మరియు మండ్ల నరేష్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు గారు మహాలక్ష్మి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయకొట్టి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకుని ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రసాద్ బాబు గారిని మండ్ల కుటుంబ సభ్యులు పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రాయచోటి మన జనప్రగతి ఏప్రిల్ 22:**–లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లండన్ లో ఉన్న వీ లోకనాథ్ రెడ్డి వీ రెడ్డి కుమారి పెళ్లిరోజు సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత తమ్ముడు లయన్ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మా అన్న వదినల పెళ్లిరోజు సందర్భంగా రోజు మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు లయన్ వి హరిచంద్ర, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు విద్యా చరిత్రలో సరికొత్త రికార్డు

**కార్పొరేట్ స్కూళ్లకు చెక్ పెట్టిన మంత్రి నారాయణ**

**నాడు భిక్షాటన.. నేడు ఇంగ్లీష్‌లో ప్రసంగం**

**వి.ఆర్. మున్సిపల్ స్కూల్‌లో అద్భుతం**

**ప్రభుత్వ బడిలో 'గ్రాడ్యుయేషన్ డే'.. 180 మంది చిన్నారులకు పట్టాలు.ఫిదా అయిన కమిషనర్**

**మంత్రి నారాయణ విజన్ -పేద విద్యార్థులకు ఫ్యూచర్**

**ఒక్క ఏడాదిలోనే 1000 మందికి పైగా విద్యార్థులు.**

**వి.ఆర్. మున్సిపల్ హైస్కూల్ విజయగాథ**









**నెల్లూరు మన జనప్రగతి ఏప్రిల్ 22:**–రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దూరదృష్టికి సజీవ సాక్ష్యం నెల్లూరు లోని వి.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్.పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను ఉచితంగా అందించాలన్న ఆయన సంకల్పం నేడు వందలాది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. కార్పొరేట్ స్కూళ్లకు సైతం సవాల్ విసిరేలా ఈ ప్రభుత్వ బడిలోని 180 మంది చిన్నారులు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా పట్టాలు అందుకోవడం నెల్లూరు విద్యా చరిత్రలోనే ఒక మైలురాయి.మంత్రి నారాయణ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దిన ఈ పాఠశాల, మొదటి అకడమిక్ ఇయర్‌లోనే ఊహించని విజయాలను నమోదు చేసింది. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ మంత్రి నారాయణ సార్ చొరవతో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు సౌకర్యం, పౌష్టికాహారం,కార్పొరేట్ టీచర్ల బోధన వల్ల 1065 మంది విద్యార్థులు ఇక్కడ అద్భుతంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా 180 మంది విద్యార్థులకు ప్రీ-గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు,మెడల్స్ పంపిణీ చేశారు.పట్టాలు అందుకున్న ప్రతి విద్యార్థి వెనుక మంత్రి కృషి నిరంతర పర్యవేక్షణ దాగి ఉందన్న విషయాన్ని కమిషనర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.నాడు భిక్షాటన–నేడు ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాటలుఒకప్పుడు భిక్షాటన చేస్తూ గడిపిన ఓ బాలుడు, నేడు ఈ స్కూల్లో చేరి ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడుతుండటం ఒక గొప్ప మార్పు అని కమీషనర్ నందన్ పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ స్వయంగా ఆ బాలుడికి అడ్మిషన్ ఇచ్చి చదువు పట్ల ఆసక్తి కలిగించారని, నేడు ఆ విద్యార్థి మూడో తరగతికి ప్రమోట్ అవ్వడం గర్వకారణమన్నారు . అంతర్జాతీయ స్థాయి వసతులు, నిష్ణాతులైన టీచర్లు,ఉచిత రవాణా సౌకర్యాలతో నెల్లూరులోని వీఆర్ ప్రభుత్వ పాఠశాల రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని కమిషనర్ నందన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతాల వెంకటరావు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటరమణ,అసిస్టెంట్ హెడ్ మాస్టర్ లక్ష్మీనారాయణ,మరియు టీచర్లు గురుప్రసాద్, జయలక్ష్మి, హరిత, చంద్రకళ, ఎంఈఓ హమీద్ పాఠశాల సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు

---

# తెగుళ్ళతో చీని రైతుల బతుకులు ఛిద్రం !

**ఓవైపు తెగుళ్లు ...మరోవైపు ధరల పతనం**

**పత్తాలేని ఉద్యానవన శాఖ అధికారులు**

**లింగాల మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** గత కొన్ని మాసాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా చీని తోటల్లో చీనిచెట్లు నిట్టనిలువున ఎండిపోతున్నాయి. దీంతో చీని రైతుల బతుకులు ఛిద్రమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం, లింగాల, తొండూరు, వేముల మండలాలతోపాటు వేంపల్లి లో కూడా గత పది సంవత్సరాలుగా వేల ఎకరాలలో విస్తారంగా చీని పంటను రైతులు సాగు చేస్తున్నారు. చీని తోటలోరైతులు దిగుబడి సాధించాలంటే కనీసం ఐదు సంవత్సరములు చిన్నపిల్లలలా చూసుకోవాల్సి ఉంటుంది. చీని సాగు చేసిన రైతులు భవిష్యత్తులో మంచి దిగుబడితోపాటు ధరలు కూడా స్థిరంగా ఉంటాయనే ఉద్దేశంతో చీని మొక్కలను కంటికి రెప్పలా చూసుకున్నారు. ప్రస్తుతం ధరలు లేకపోవడంతో రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చీనీ తోటలకుతెగుళ్లు ఆశించి నిట్ట నిలువునా చీనిచెట్లు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే కంటికి రెప్పలా చూసుకున్న చీని తోటలను తెగుళ్ల నుంచి కాపాడలేక వందల ఎకరాలలో నరికి వేశారు.**తెగుళ్లతో ఎండిపోతున్న చీని తోటలు:** గత కొంతకాలంగా చీని తోటల్లో చెట్లు నిట్ట నిలువున ఎండిపోతుండడంతో చీని రైతన్నల పరిస్థితి కడుదయనీయంగా మారింది. ఈ పరిస్థితిపై రైతన్నలు ఉద్యానవన శాఖ అధికారులను వారి కార్యాలయాల వద్ద సంప్రదించితే నీటి ఎద్దడితో అని ఒకసారి, వేరుకుల్లుతో అని మరోసారి , పులుసు పురుగుతో అని ఇంకోసారి చెబుతున్నారు. తెగులు సోకిన చీనీ చెట్లు బతకాలంటే కాపర్ ఆక్సి క్లోరైడ్ చెట్టు అంచుల భాగంలో చీని చెట్టు చుట్టూ భూమిలో పోయమని ఒకసారి, జీవ నియంత్రణ ఎరువులు అయినా ట్రైకోడెర్మా, సుడోమానాస్, బాసిల్లస్ లను చెట్టు చుట్టూ భూమిలో పోయమని మరోసారి, పొలుసు పురుగు అయితే హోస్టోథియాన్, లేదా మోనోక్రోటోపాస్ మందు నీటిని గోనెసంచితో తడిపి కొమ్మలకంతా రుద్దమని అధికారులు తమ కార్యాలయాలలో కూర్చుని రైతులకు ఉచిత సలహాలు ఇస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్ళ ఉధృతి తగ్గడం లేదు.**పత్తాలేని ఉద్యానవన శాఖ అధికారులు:** పులివెందుల నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించి ముగ్గురు ఉద్యానవన శాఖ అధికారులు ఉన్నారు. వేల ఎకరాల్లో నిట్ట చీనిచెట్లు నిట్టనిలువునా ఎండిపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం తమ తమ కార్యాలయాలు విడిచి రైతుల పొలాల్లోకి వెళ్లి రైతులతో చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టలేదనే విమర్శలు కోకొల్లలు. ఇప్పటికైనా ఉద్యానవన శాఖ అధికారులు వేల ఎకరాల్లో సాగుచేసిన చీని తోటల్లో నిట్ట నిలువునా ఎండిపోతున్న మొక్కలకు ఉన్న రోగాన్ని గుర్తించి రైతులకు పలు సలహాలు,సూచనలు అందించి చీనీ చెట్లను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే భవిష్యత్తులో దేశవ్యాప్తంగా పేరు ఉన్న "పులివెందుల చీని" తోటలు కనుమరుగవుతాయనుటలో అతిశయోక్తి లేదు.



---

# మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఆరంభం

**పట్టణ ప్రజల కల సాకారం!!..**

**నాణ్యమైన విద్యకు నూతన ద్వారం!..**

**త్వరలో ఐదు ఎకరాల్లో శాశ్వత భవనాలకు**

**శ్రీకారం: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**




**మదనపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 22:**–మదనపల్లి పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం కావడం గర్వకారణమని, దీని ద్వారా పట్టణ వాసుల ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయి విద్యాసంస్థ మదనపల్లిలో ఏర్పాటు కావడం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారు.బుధవారం మదనపల్లి పట్టణంలోని వలసపల్లిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బ్యాండ్ మేళంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులు పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ ఆహ్వానం అందించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. క్లాస్ వన్ గదిని ఒక విద్యార్థితో కలిసి ప్రారంభించి విద్యా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడ ఘన చరిత్ర కలిగిన మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం స్థాపన ఎంతో విశేషమని అన్నారు. అనేక అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి విద్యాలయం ప్రారంభం కావడం శుభ పరిణామమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారని, వారి మార్గదర్శకత్వంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన త్వరితగతిన సాధ్యమైందన్నారు. మంజూరైన ఈ విద్యాసంస్థ ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రారంభం కావడానికి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ జరిపిందని చెప్పారు.ఈ విద్యాలయం ద్వారా నాణ్యమైన, ఆధునిక విద్య అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందన్నారు. ప్రభుత్వం విద్యాలయం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, త్వరలోనే శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఆధునిక తరగతి గదులు, ల్యాబొరేటరీలు, క్రీడా మైదానం వంటి అన్ని సౌకర్యాలతో విద్యాలయాన్ని అభివృద్ధి చేయడంపై జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఈ విద్యాలయం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర వృత్తులలో పనిచేసే కుటుంబాలు, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మెరుగైన విద్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూడ విద్యాలయం స్థాపనలో జిల్లా కలెక్టర్ అందించిన సహకారం అమూల్యమని తెలిపారు. ఆయన చొరవతో ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన లభించాయని, భవన నిర్మాణానికి స్థల కేటాయింపు కూడా సాధ్యమైందని పేర్కొన్నారు. అడ్మిషన్ ప్రక్రియను కలెక్టర్ నియమించిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనురాధ, డిప్యూటీ డిఇఓ లోకేశ్వర్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**● డీలర్ల సమావేశంలో తహాశీల్దార్ మునివేలు**




**బొమ్మనహాళ్ మన జనప్రగతి ఏప్రిల్ 22 :**–చౌక డిపోల డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి వినియోగదారులకు నిత్యావసర రేషను సక్రమంగా అందించాలని. మండల తహాశీల్దార్ మునివేలు తెలిపారు.బుధువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చౌక దుకాణాల నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ..ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపులను తెరచి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముందుగానే 65 సంత్సరాలు దాటిన వృద్ధులకు బియ్యాన్ని డీలర్లు ఇంటికి వెళ్లి అందించాలన్నారు,రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వినియోగదారులకు సేవలు అందించాలన్నారు,వినియోగదారుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా చౌక దుకాణాలను నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.తహాశీల్దార్ మునివేలు,సీనియర్ అసిస్టెంట్, వివిధ గ్రామాల స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

## హ్యాండిల్ ఎక్స్-రే ద్వారా ఉచిత టిబి పరీక్షలు




**బొమ్మనహల్ మన జనప్రగతి ఏప్రిల్ 22:**–మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యన్.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో శ్రీ సద్గురు మఠంలో ప్రజలకు ఉచిత టిబి పరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 100 మందికి హ్యాండిల్ ఎక్స్-రే ద్వారా పరీక్షలు చేపట్టారు. అదేవిదంగా టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఎం.కే. సత్యనారాయణ,ఎక్స్-రే టెక్నీషియన్ జే.అశోక్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు,వారు మాట్లాడుతూ.. ఏ మానవునికైన వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా సరైన చికిత్స పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమాదేవి,ఆశ కార్యకర్తలు శ్రావణి,హైమవతి మరియు ప్రజలను పాల్గొన్నారు.

## ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జి గౌతమ్ కుమార్ తిరుమల శ్రీవారిని దర్శనం



**ఉరవకొండ,మన జనప్రగతి ఏప్రిల్ 22 :-** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జి గౌతమ్ కుమార్ ఈరోజు తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలోకి రావాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం శ్రమించే పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా తిరిగి రావడం రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం గౌతమ్ కుమార్ జపాలిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని కూడా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమ్ కుమార్ వెంట జనసేన నాయకుడు మణికుమార్ మరియు ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174